
# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

## సెన్సెక్స్ @ 84,000

చారిత్రక గరిష్ఠ స్థాయికి సూచీలు

సెన్సెక్స్ 1,360, నిఫ్టీ 375 పాయింట్ల లాభం

6.24 లక్షల కోట్లు పెరిగిన సంపద

› 12



## నీట్ 'స్థానికత'పై విద్యార్థులకు ఊరట

పిటిషనర్లు కౌన్సెలింగ్‌కు హాజరుకావొచ్చు

సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

ఈ ఒక్కసారి అవకాశం ఇస్తామన్న ప్రభుత్వం

› 9


శనివారం SATURDAY 21.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 87 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

శనివారం, సూర్యోదయం: 6-05, సూర్యాస్తమయం: 6-13. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: చవితి సాయంత్రం 6-14 వరకు. నక్షత్రం: భరణి రాత్రి 12-36 వరకు. వర్జ్యం: పగలు 11-29 నుంచి పగలు 12-56 వరకు. రాహుకాలం: ఉదయం 9-07 నుంచి ఉదయం 10-38 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-05 నుంచి ఉదయం 7-42 వరకు. అమృతకాలం: రాత్రి 8-13 నుంచి రాత్రి 9-40 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 8-46 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


### సౌత్ అలైన్‌మెంట్‌పై సర్కారు కమిటీ

# మార్పు ఎందుకోసం?

- 14 మంది అధికారులతో కమిటీ ఏర్పాటు
- రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం.. రైతుల్లో పలు సందేహాలు
- గత సర్కారు హయాంలోనే అలైన్‌మెంట్ పూర్తి
- గ్రౌండ్‌లో మార్కింగ్.. కేంద్రానికి ఇప్పటికే ప్రతిపాదన
- మళ్లీ ఇప్పుడు కొత్తగా మార్పు చేర్పులు ఎవరికోసం?
- స్పష్టం చేయని ప్రభుత్వం.. ముక్తసరి ప్రకటనతో సరి
- క్యాబినెట్ నిర్ణయానికి ముందే కొత్త అలైన్‌మెంట్!
- ఇటీవలే ముఖ్యమంత్రికి అధికారుల ప్రజెంటేషన్
- కమిటీని ముందుపెట్టి ముద్రవేయించుకునే యత్నమా!




హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): రీజినల్ రింగ్‌రోడ్డు (ట్రిపుల్ ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఖరారు చేసేందుకు ప్రభుత్వం 12 మంది అధికారులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ కమిటీలో రోడ్లు, భవనాలు, పురపాలక, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శులతోపాటు ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం పరిధిలోని జిల్లాల కలెక్టర్లు (యాదాద్రి-భువనగిరి, నల్లగొండ, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి)తో పాటు రోడ్లు, భవనాలు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు.. ఇలా 12 మంది సభ్యులు ఈ కమిటీలో ఉంటారని చెప్పారు. ఇంతకు ముందే గత ప్రభుత్వ హయాంలో భారత జాతీయ రహదారుల అధీకృత సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) రూపొందించిన ట్రిపుల్-ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్‌ను మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్ణయించిందన్న సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం › 10వ పేజీలో

# సీబీఐ దర్యాప్తు జరపాలి

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు అసలు గుట్టు తేల్చాలి: ప్రశాంత్‌రెడ్డి

- కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి
- లేదంటే కాంగ్రెస్ - బీజేపీలు కుమ్మక్కు అయినట్టే
- అలైన్‌మెంట్ మార్పుతో ప్రభుత్వ పెద్దల భూదందా
- వందల ఎకరాల చెర.. అందుకే ట్రిపుల్ ఆర్‌పై కుట్ర
- ఫోర్త్‌సిటీ కోసం రూట్ మార్చారన్నది పచ్చి అబద్ధం
- కొత్త అలైన్‌మెంట్‌తోనే రింగ్‌రోడ్డు మరింత దూరం
- మార్పుల మర్మమేమిటో ముఖ్యమంత్రి చెప్పాలి
- అలైన్‌మెంట్‌కు గ్రామసభల ఆమోదం పొందాలి
- మార్పుతో లాభనష్టాలను ప్రజలకు వివరించాలి
- యథేచ్ఛగా మారిస్తే కేంద్రం ట్రిపుల్‌ఆర్ చేపట్టదు
- అందుకే రాష్ట్ర ప్రభుత్వమే ప్రాజెక్టు చేపట్టేలా స్కెచ్
- తద్వారా సొంత కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే ప్లాన్
- వరల్డ్‌బ్యాంకు అప్పు కోసం దేబిరింపు దానికోసమే
- పెద్దల స్వలాభానికి ప్రజలపై 12,500 కోట్ల భారం
- ట్రిపుల్‌ఆర్ తెచ్చానన్న కిషన్‌రెడ్డి స్పందించట్లేదేం?
- కొత్త అలైన్‌మెంట్‌పై మాజీమంత్రి ప్రశాంత్‌రెడ్డి ఫైర్



ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పుపై శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) గతంలోనే రూపొందించిన ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను మార్చటం వెనుక మతలబు ఏమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ కోసమే ఈ మార్పు అని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్తున్నా.. మునుపటిదాని కంటే కొత్త అలైన్‌మెంట్ ఆ సిటీకి మరింత దూరం ఎందుకు పోతున్నదో సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు. గత కొన్నిరోజులుగా ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్ మార్పుపై గ్రామాల్లో ఆందోళన వ్యక్తమవుతున్న తరుణంలో శుక్రవారం తెలంగాణభవన్‌లో ప్రశాంత్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. అలైన్‌మెంట్ మార్పు వెనుక కుట్రలు ఉన్నాయని పక్కా ఆధారాలతో గుట్టు విప్పారు. దక్షిణ భాగం › 5వ పేజీలో

### అలైన్‌మెంట్ లైన్ తప్పిందిలా...

- బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను రూపొందించిన కేంద్రం
- అప్పట్లో ఏ ఊరిలోనూ ఒక్క రైతైనా ఆందోళన చెందలేదు
- దక్షిణ భాగాన్ని భారత్‌మాల కింద చేపట్టాల్నా? మరో పథకం కింద చేపట్టాల్నా? అని కేంద్రం యోచన
- ఈ తరుణంలో సౌత్‌లో భారీ మార్పులు చేసిన ప్రభుత్వం
- పూర్తిగా కాకుండా కొన్నిచోట్ల పాత అలైన్‌మెంటుకు 2-5 కిలోమీటర్ల దూరం జరిగిన రింగు
- అక్కడే ప్రభుత్వ పెద్దలకు, కాంగ్రెస్ నేతలకు, ఓ కీలక నేత కుటుంబానికి భారీ ఎత్తున ల్యాండ్ బ్యాంక్
- ఫ్యూచర్/ఫోర్త్ సిటీ కోసమే మార్పు అనేది ఒక సాకు. కొత్త మ్యాప్‌లోనే మరింత దూరంగా రింగ్ రోడ్డు
- రీజనల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ ఇష్టానుసారంగా మార్చితే ప్రాజెక్టు నుంచి తప్పకోనున్న కేంద్రప్రభుత్వం
- కేంద్రం తప్పకుంటే దక్షిణ భాగం నిర్మాణానికి రాష్ట్రంపై రూ.12,500 కోట్ల భారం
- ప్రపంచబ్యాంకు రుణంతో చేపట్టాలని ప్రభుత్వ యత్నం
- తమ భూముల రేట్ల కోసం తెలంగాణ ప్రజలపై రుణ భారం
- అధికారంలోకి వచ్చిన నెలకే కుందారం భూముల చెర
- ట్రిపుల్ ఆర్ తెచ్చానన్న కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడరు?
- ట్రిపుల్ ఆర్ భూ దందాపై కేంద్రమంత్రి బండి సంజయ్ సీబీఐ విచారణ జరిపించాలి. లేకపోతే కాంగ్రెస్-బీజేపీలు ఒక్కటేనని తేలిపోయినట్టే.

## హైడ్రాకు సూపర్ పవర్స్

- చట్టబద్ధత, సర్వాధికారాల కల్పన.. 3 యూనివర్సిటీల పేర్లు మార్పు › 10
- వానకాలం నుంచే సన్నాలకు 500 బోనస్.. జనవరి నుంచి రేషన్ సన్నబియ్యం
- ఎస్సెల్బీసీ టన్నెల్ పనుల అంచనాల పెంపు.. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం

## రేవంత్‌కు రిపోర్ట్ చేయొద్దు

ఓటుకు నోటు దర్యాప్తుపై సుప్రీం ఆదేశం

నోరు జాగ్రత్త అంటూ సీఎంకు చురక

› 10

# హెరిటేజ్ జాతర.. 'విజయ'కు పాతర

ఏపీ ఎఫెక్ట్

- తెలంగాణలో చంద్రబాబు సంస్థ హెరిటేజ్ భారీ పెట్టుబడి
- రూ.200 కోట్లతో భారీ డెయిరీ ఏర్పాటుకు సన్నాహాలు
- ఇదే జరిగితే ప్రభుత్వ డెయిరీ విజయ కథ ముగిసినట్టే
- ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో నష్టాల్లోకి విజయ డెయిరీ
- మూడు నెలలుగా పాడి రైతులకు బిల్లుల చెల్లింపుల్లేవ్
- ఇతర డెయిరీలకు రైతులు మళ్లాలనే బిల్లుల జాప్యమా?
- ఉద్దేశపూర్వకంగానే పాడిగేదెను బలిపెడుతున్న ప్రభుత్వం
- కేసీఆర్ హయాంలో ఏర్పాటైన మెగా డెయిరీపైనా నిర్లక్ష్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వరంగ సంస్థ విజయ డెయిరీని నిర్వీర్యం చేసే దిశగా పావులు కదులుతున్నాయి. విజయ డెయిరీకి పోటీగా ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధం అవుతున్నట్టు తెలిసింది. రూ.200 కోట్లకు పైగా పెట్టుబడితో శామీర్‌పేటలో డెయిరీతో పాటు ఐస్‌క్రీం తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోతున్నట్టు సమాచారం. దీనిపై ఇటీవల జరిగిన హెరిటేజ్ బోర్డు మీటింగ్‌లో నిర్ణయం కూడా తీసుకున్నట్టు తెలిసింది. ఇదే జరిగితే విజయ డెయిరీ చరిత్రలో › 2వ పేజీలో



# త్వరలో మద్యం ధరల పెంపు?

- పెరిగిన ధరల్లో ప్రధాన వాటా కంపెనీలకే.. సర్కారు ఖజానాను కొల్లగొట్టేందుకు భారీ కుట్ర › 10
- తెలుగు రాష్ట్రాల్లో ఒకే తీరు ధరలకు కసరత్తు.. చక్రం తిప్పుతున్న పొరుగు రాష్ట్రపు అనుంగుడు
- అస్మదీయులకే మద్యం సరఫరా కాంట్రాక్టులు.. అక్టోబర్ చివర్లో ధరలపై వెలువడనున్న నిర్ణయం